సంపుటి - 6 ఆగస్టు - 2022 సంచిక - 1

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................... 3

స్వాతంత్ర్యం ............................................... 6

శ్రమలు -క్రైస్తవులు ......................................... 8

పునీత మోనికమ్మ ....................................... 10

బైబిల్ దర్శనం.............................................. 12

ఏంజెల్స్ కార్నర్............................................ 14

శుభవచనం బైబిల్ క్విజ్................................. 15

ఇంద్రధనుస్సు................................................ 17

యువ స్పందన ............................................. 19

బైబిల్ దృశ్యమాలిక...................................... 20

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.................... 23













**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ ఎబిన్
సిస్టర్ హృదయ ASMI
సిస్టర్ క్రిస్టీన CMC
Mr. M. సత్యం
Mr. J. లూర్దు స్వామి
Mrs. K. శ్రీలత



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**నేను వేకువ రెక్కలు కట్టుకొని సముద్ర**

**దిగంతములలో నివసించినను,**

**నీ వచటను నీ చేతితో నన్ను నడిపింతువు.**

**నీ కుడి చేతితో నన్ను ఆదుకొందువు.**

**(కీర్తన 139, 9-10)**

**నోవెల్ కరోనా వైరస్ (కొవిడ్-19) నుండి విడుదల కొరకు ప్రార్థన**

మహాకృపాసంపన్నుడైన పరమతండ్రి, మీరు ఈ లోకమంతటిపై, మానవులందరిపై మీ ప్రేమను కుమ్మరిస్తున్నారు. అందరిపై ప్రత్యేకముగా అనారోగ్యముతో బాధపడుతున్న వారిపై మీ అనుగ్రహములను కురిపిస్తున్నారు. ఓ ప్రభువా, కరోనా వైరస్ సోకిన వారిని మీకు సమర్పించి ప్రార్థిస్తున్నాము. "అతడు పొందిన దెబ్బల ద్వారా మనకు ఆరోగ్యము చేకూరెను" అన్న వాక్యమును ఆధారముగా చేసికొని మీ సన్నిధిలో మొరపెడుతున్నాము. మా కన్నీటి మొరను ఆలకించండి. కరోనా వైరస్ సోకిన వారిపై మీ దయగల హస్తమును చాపండి. వారిని స్వస్థపరచండి. ఈ వైరస్ సోకిన వారిని, దానికి బలైపోతున్న వారి కుటుంబాలను ఓదార్చండి. రోగులకు చికిత్సనందిస్తున్న వైద్యులను, వారికి సహాయం చేస్తున్న వారిని, ప్రభుత్వ యంత్రాంగమును దీవించండి. ఈ వైరస్‌కు మందును కనుగొనుటకు చేసే పరిశోధనలను, అన్ని ప్రయత్నాలను ఫలవంతం చేయండి. ప్రపంచమంతటిపై మీ స్వస్థత వరమును జడివానలా కురిపించండి. ఈ వైరస్ మాకు సోకకుండా ఉండుటకు మీ సంరక్షణను మాకు దయచేయండి. ఈ ప్రార్థనను పరమవైద్యుడైన యేసు క్రీస్తు నామమున వేడుకుంటున్నాము. ఆమెన్.

**1 పరలోక జపం, 1 మంగళవార్త జపం, 1 త్రిత్వ స్తోత్రం**

# తండ్రి గారి సందేశం....



## "క్రైస్తవునికి, క్రీస్తుకు మధ్య సన్నిహిత సంబంధం"

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

క్రైస్తవునికి క్రీస్తు ఎంత సన్నిహితంగా ఉన్నారు? ద్రాక్షతీగ ద్రాక్షావల్లికి ఎంత సన్నిహితంగా ఉందో అంత సన్నిహితంగా! యేసు యిలా చెప్పనారంభించారు. "నేను నిజమైన ద్రాక్షవల్లి, నా తండ్రి వ్యవసాయి" (యోహాను 15,1). తరువాత ఆయన, "నేను ద్రాక్షవల్లిని మీరు కొమ్మలు" అని అన్నారు (యోహాను 15,5). ద్రాక్షవల్లిని గూర్చి ఆలోచించు, తీగెలు ద్రాక్షవల్లికి ఎంత సమీపంగా ఉన్నాయి? వాటి మధ్య తారతమ్యమును వేరుచేయుట కష్టం, అవి అత్యంత సన్నిహితంగా ఉన్నాయి. అంత సన్నిహితంగా క్రైస్తవులు క్రీస్తుతో అతకబడియున్నారు!

ఈ దగ్గర సంబంధాన్ని క్రొత్త నిబంధన అనేక చోట్ల ప్రస్తావిస్తుంది. "మనము అందరము క్రీస్తు యేసు నందు జ్ఞానస్నానము పొందినపుడు ఆయన మరణము నందు జ్ఞానస్నానము పొందితిమని మీకు తెలియదా? కనుక, మన జ్ఞానస్నానము వలన మనము ఆయనతో సమాధి చేయబడి ఆయన మరణమున పాలు పంచుకొంటిమి. ఏలయన, తండ్రి ప్రభావముచే మరణము నుండి క్రీస్తు లేవనెత్తబడినట్లే, మనమును ఒక క్రొత్త జీవితమును గడుపుటకే అట్లు జరిగెను. ఆయన మరణములో మనము ఆయనతో ఏకమై యుండినచో, ఆయన పునరుత్థానములో కూడ మనము తప్పక ఆయనతో ఏకమై యుందుము" (రోమా 6,3-5) "ఏలయన క్రీస్తులోనికి జ్ఞానస్నానము పొందిన మీరు అందరును క్రీస్తును ధరించియున్నారు" (గలతీ 3,27) క్రైస్తవులుగా మనమిలా చెప్పవచ్చు. "కనుక ఇక జీవించునది నేను కాదు. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" (గలతీ 2,20). ఎందుకనగా "నాకు జీవించడం క్రీస్తు. మరణించడం లాభం" (ఫిలిప్పీ 1,21). "ఏలన, మీరు మరణించితిరి. మీ జీవితము క్రీస్తుతో పాటు దేవుని యందు గుప్తమై ఉన్నది" (కొలొస్సీ 3,3). "ఆ రహస్యము ఏమనగా క్రీస్తు మీలో ఉన్నాడు. అనగా మీరు దేవుని మహిమలో పాలుపంచుకొనగలరు" (కొలొస్సీ1,27). క్రీస్తుతో మన సన్నిహిత సంబంధం వ్యక్తిగతమైనది. **క్రీస్తుతో సన్నిహిత సంబంధాన్ని మనం నిలుపుకొంటూ ఉండాలి.**

క్రీస్తుతో మనకున్న సన్నిహిత సంబంధం తెగిపోయే అవకాశమున్నట్లు సువార్త తేటగా ప్రకటిస్తుంది. "నా యందు నివసింపనివాడు తీగవలె పారవేయబడి ఎండిపోవును. అట్టి కొమ్మలను ప్రోగుచేసి నిప్పులో వేసి తగుల బెట్టుదురు" (యోహాను 15,6). అందువలన ఈ సంబంధం నిలుపుకొనడం మన మీదనే ఆధారపడియుంది. తన యందు

నిలిచియుండడం అవసరమని యేసు మాటిమాటికి చెప్పారు. "నేను మీ యందు ఉందును. మీరు నా యందు ఉండుడు. ద్రాక్షవల్లి యందు ఉండని కొమ్మ దానియంతట అది ఫలింపజాలదు. అట్లే మీరును నా యందు ఉండనిచో ఫలింపజాలరు" (యోహాను 15,4). "నేను ద్రాక్షవల్లిని, మీరు కొమ్మలు. ఎవడు నా యందు ఉండునో, నేను ఎవనియందు ఉందునో అతడు అధికముగ ఫలించును. ఏలయన, నేను లేక మీరు ఏమియు చేయజాలరు" (యోహాను 15,5). "నా యందు నివసింపనివాడు తీగవలె పారవేయడి ఎండిపోవును. అట్టి కొమ్మలను ప్రోగుచేసి నిప్పులో వేసి తగుల బెట్టుదురు" (యోహాను 15,6). "నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచియున్నచో మీరు ఏమి కోరినను అది మీకు ఒసగబడును" (యోహాను 15,7). "నేను నా తండ్రి ఆజ్ఞలను పాటించి ఆయన ప్రేమలో నెలకొని ఉండినట్లు మీరు నా ఆజ్ఞలను పాటించినచో నా ప్రేమలో నెలకొని ఉందురు" (యోహాను 15,10). క్రీస్తు నందు నిలిచియుండుడి! అది ఆజ్ఞ! క్రీస్తుకు మనం దగ్గరగా ఉండడమో లేకుండడమో అనేది క్రీస్తు మీద కాదు, మన మీదనే ఆధారపడియుంటుందని ఈ వాక్యాలు మనకు తెలుపుతున్నాయి. క్రీస్తును పోలి ఉండ ప్రయత్నించే వారితో కలిసియుండి క్రీస్తు మార్గానికి భిన్నంగా జీవించే వారితో ఎక్కువ సమయాన్ని గడిపినట్లయితే, వారి మాదిరిగా మారిపోతావు. "మోస పోకుడు. చెడ్డ స్నేహితులు మంచి నడవడికను నాశము చేయుదురు" (1 కొరింతీ 15,33). దీనికి తోడు ఈ లేఖన భాగము ప్రత్యేకించి రెండు విషయాలను మన నుండి కోరుతుంది. **మొదటిది, మనం క్రీస్తు మాటలయందు నిలిచియుండాలని కోరుతుంది**. క్రీస్తు మాటలవలన మనం శుద్ధీకరింపబడ్డాం. "నేను మీతో చెప్పిన మాట వలన మీరు ఇప్పుడు శుద్ధులైతిరి" (యోహాను 15,3). **రెండవది, క్రీస్తుతో మరింత దగ్గర సంబంధం ఆయన ఆజ్ఞలను పాటించవలసిందిగా కోరుతుంది.** "నేను నా తండ్రి ఆజ్ఞలను పాటించి ఆయన ప్రేమలో నెలకొని ఉండినట్లు మీరు నా ఆజ్ఞలను పాటించినచో నా ప్రేమలో నెలకొని ఉందురు (యోహాను 15,10). నీవు క్రీస్తుకు సన్నిహితుడవుగా నిలువగోరితే, యేసు ఏమి చెప్పారో దాన్ని నెరవేర్చడం అవసరం. క్రీస్తుకు సన్నిహితంగా మనం ఉండాలి. ఎందుకంటే, ఆయనతో బంధం లేకుంటే మనం ఆయన యందు నిలిచియుండనట్లయితే ఈ క్రింది విషయాలు మన జీవితములో జరుగుతాయి. **1. మనం ఫలములు ఫలించలేం.** "నేను మీ యందు ఉందును. మీరు నా యందు ఉండుడు. ద్రాక్షవల్లి యందు ఉండని కొమ్మ దానియంతట అది ఫలింపజాలదు". అట్లే మీరును నా యందు ఉండనిచో ఫలింపజాలరు (యోహాను 15,4). **2. మనం దేనిని సాధించలేం.** "నేను ద్రాక్షవల్లిని, మీరు కొమ్మలు. ఎవడు నా యందు ఉండునో, నేను ఎవని యందు ఉందునో, నేను ఎవనియందు ఉందునో అతడు అధికముగ ఫలించును. ఏలయన, నేను లేక మీరు ఏమియు చేయజాలరు" (యోహాను 15,5). **3. మనం నరికివేయబడతాం!** "నా యందు నివసింపనివాడు తీగవలె పారవేయబడి ఎండిపోవును. అట్టి కొమ్మలను ప్రోగుచేసి నిప్పులో వేసి తగుల బెట్టుదురు (15,6).

**క్రీస్తుతో మనకున్న దగ్గర సంబంధానికి ఫలితం**

మనం క్రీస్తునందు నిలిచియున్నట్టయితే, ఫలితమేమైయుంటుంది? **1. మనం అడుగుదానిని పొందుతాం.** "నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచియున్నచో మీరు ఏమి కోరినను అది మీకు ఒసగబడును" (యోహాను 15,7).

**2. దేవుడు మహిమపరచబడతాడు.** "మీరు అధికముగా ఫలించుట యందు నా తండ్రి మహిమ పరుపడును. ఇందువలన మీరు నా శిష్యులులగుదురు" (యోహాను 15,8). **3. మనము క్రీస్తు ప్రేమ యందు నిలిచియుందుము.** "నేను నా తండ్రి ఆజ్ఞలను పాటించి ఆయన ప్రేమలో నెలకొని ఉండినట్లు మీరు నా ఆజ్ఞలను పాటించినచో నా ప్రేమలో నెలకొని ఉందురు" (యోహాను 15,10). క్రీస్తు అందరిని ప్రేమిస్తారు కాని, ఆయన ఆజ్ఞలు గైకొను వారై, ఎడతెగక ఆయనతో సన్నిహితంగా నిలిచియుండువారు ఆయన ప్రేమ వలన అనేక మేలులు పొందుకుంటారు. **4. మన సంతోషము సంపూర్ణమై యుంటుంది.** "నా ఆనందము మీ యందు ఉండవలయుననియు, మీ అనందము పరిపూర్ణము కావాలయుననియు నేను మీతో ఈ విషయములు చెప్పుచున్నాను'' (యోహాను 15,11). మనం సంతోషంగా ఉండాలని యేసు కోరుతున్నారు. మనం ఎలా సంతోషంగా ఉండగలం? క్రీస్తుతో మనకు గల సంబంధంలో నిలిచియుండడం వలన! మనం క్రీస్తుతో సన్నిహితంగా ఉన్నట్లుయితే, ఫలభరితంగా ఉంటాం, మనం అడిగినదాన్ని పొందుతాం, దేవుని మహిమ పరుచుదాం.

క్రీస్తుకు సన్నిహితంగా నిలిచియుండడం చావు బ్రతుకులకు సంబంధించింది. గుండె లేకుండ మనం బ్రతుకగలమా? మోటారు లేకుండ కారు నడువగలదా? తనకు పోషణనందించు ద్రాక్షవల్లితో సంబంధం లేకుండ తీగె జీవించగలదా? అదే విధంగా, క్రీస్తుతో సంబంధం లేకుండ క్రైస్తవుడు సజీవుడై యుండలేడు. మన శక్తికి ఆయన మూలమైయున్నారు. ఆయన మనలను బలపరచువారు. కావున క్రీస్తుకు సన్నిహితంగా నిలిచియుందాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

**మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకుడు. అపుడు అన్నియు మీకు అనుగ్రహింపబడును.**

**(మత్తయి 6.33)**



# స్వాతంత్ర్యం

1. స్వతంత్రులుగ జీవించుటకై క్రీస్తు మనకు విముక్తి కలిగించెను. కనుక, దృఢముగ నిలబడుడు. బానిసత్వము అను కాడిని మరల మీపై పడనీయకుడు (గలతీ 5,1).

2. ఏలయన మరణించినవాడు పాపము నుండి విముక్తుడాయెను (రోమీ 6,7).

3. సోదరులారా! స్వతంత్రులుగా ఉండుటకై మీరు పిలువబడితిరి. కాని ఈ స్వేచ్ఛ, మీరు శారీరక వ్యామోహములకు లొంగిపోవుటకు మిష కాకుండ చూచుకొనుడు. కాని ఒకరినిఒకరు ప్రేమతో సేవకులుగా నుండుడు (గలతీ 5,13).

4. మీరు సత్యమును గ్రహించెదరు. సత్యము మిమ్ము స్వతంత్రులను చేయును (యోహాను8,32)

5. స్వేచ్ఛా జీవులుగ బ్రతుకుడు. కాని మీ స్వేచ్ఛ ద్వారా దౌష్ట్యమును కప్పిపుచ్చకుడు. దేవుని దాసులుగనే జీవింపుడు. అందరిని గౌరవింపుడు. తోడి విశ్వాసులను ప్రేమింపుడు, దేవుని యందు భయభక్తులు కలిగి ఉండుడు. చక్రవర్తికి మర్యాదచూపుడు
(1 పేతురు 2,16-17).

6. నేను ఇరుకునందుండి ప్రభువునకు మిరపెట్టితిని ఆయన విశాలస్థలమునందు నాకు బదులిచ్చెను (కీర్తన 118,5)

7. కుమారుడు మిమ్ము స్వతంత్రులను చేసిన యెడల నిజముగ మీరు స్వతంత్రులై ఉందురు (యోహాను 8,36)

8. మీరు పాపముల నుండి విముక్తులై నీతికి దాసులైతిరి (రోమీ 6,18).

9. ఏలయన, క్రీస్తు యేసుతో మనకు జీవమిచ్చెడి ఆత్మ యొక్క చట్టము, పాపమును మృత్యువును కలిగించు చట్టమునుండి నాకు విముక్తిని ప్రసాదించెను (రోమీ 8,2).

10. ఏలయన సృష్టియే వినాశనదాస్యము నుండి విడిపింపబడి దేవుని పుత్రుల మహిమోపేతమైన స్వాతంత్ర్యమునందు పాలుపంచుకొనును (రోమీ 8,21)

11. నేను స్వతంత్రుడను. ఎవరికిని దాసుడను కాను. కాని ఇంకను ఎక్కువమందిని సంపాదించుకొనుటకు అందరికిని నన్ను నేను దాసునిగ చేసికొనుచున్నాను (1 కొరింతీ 9,19).

12. కాని, ఈనాడు మీరు పాపమునుండి విముక్తిపొంది, దేవునికి దాసులైతిరి. పవిత్రతకు చెందిన మీ ఫలితమును మీరు స్వీకరించితిరి. అంతేకాక, చివరకు మీకు శాశ్వత జీవితము లభించును (రోమీ 6,22).

13. ఏలయన దేవుని కృపావరమునకే గాని ధర్మశాస్త్రమునకు మీరు ఇక లోబడి ఉండనందున పాపము మిమ్ము ఇక పరిపాలింపదు (రోమీ 6,14).

14. ఏలయన ప్రభువుచే పిలువబడిన సేవకుడు ప్రభువునకు చెందిన స్వతంత్రుడే. అట్లే క్రీస్తుచే పిలువబడిన స్వతంత్రుడు ఆయనకు సేవకుడే (1 కొరింతీ 7,22).

15. మోషే చట్టము వలన ఏ విషయములలో మీరు నీతిమంతులుగా తీర్పబడలేకపోతిరో ఆ విషయములన్నింటిలో, విశ్వసించు ప్రతివాడును ఈయన వలననే నీతిమంతుడిగా తీర్చబడునని మీరు తెలుసుకొనుడు (అ.కా. 13,39).

16. నేను ఏదియైనను చేయవచ్చును అని యెవడైన పలుకవచ్చును. నిజమే, కాని అన్నియును మీకు మంచివికావు. నేను ఏదియైనను చేయవచ్చును అని నేను చెప్పవచ్చును. కాని ఏదియైనను నన్ను బానిసగా చేయుటకు నేను ఒప్పుకొనను (1 కొరింతీ 6,12).

17. నేను నీ ఉపదేశములను చేకొందును గనుక స్వేచ్ఛగా మనుదును (కీర్తన 119,45).

18. తాను పుత్రులని పిలుచువారు, రక్తమాంస పూరితములగు శరీరములు కలవారగుటచే తామను వారివలె అగుటయేకాక, వారి మానవస్వభావము నందు తానును భాగస్వామి అయ్యెను. మృత్యువుపై అధికారముగల సైతానును తనమరణము ద్వారా నశింప చేయుటకును, తద్వారా మృత్యుభయముచేత తమ జీవితమంతయు బానిసత్వమున గడిపినవారికి విముక్తిని ప్రసాదించుటకును ఆయన అటులయ్యెను (హెబ్రీ 2,14-15).

**"లోకమునకు వెలుగును నేనే. నన్ను అనుసరించు వాడు అంధకారమున నడువక జీవపు వెలుగును పొందును."**

**(యోహాను 8,12)**



# శ్రమలు – క్రైస్తవులు

శ్రమలకు ఒక సానుకూల కోణం (Possitive angle) కూడా ఉంది. క్రైస్తవులు శ్రమలు పొందెటప్పుడు ముఖ్యంగా దైవసేవకులు శ్రమలు పొందేటప్పుడు చాలా సార్లు అది చూడడానికి చాలా వ్యతిరేక కోణంగా (Nagative) చాలా బాధాకరంగా, చాలా విపరీతంగా, భరించలేనిదిగా ఉన్నప్పటికి దానికి ఒక సానుకూల కోణం కూడ ఉంది. ఒక మంచి కోణం కూడ ఉంది. యోబు యొక్క చరిత్ర మనందరికి తెలుసు యోబుని అపవాధి టార్గెట్ చేశాడు. అపవాది దేవునితో సవాలు విసిరి అతని ప్రాణాన్ని తప్ప మిగతా అంతా నాశనం చేయడానికి అనుమతి పొందాడు. బహుశ యోబు చనిపోయెనాటికి తన జీవితంలో ఇదంతా ఎందుకు జరిగిందో కూడ యోబుకు తెలియదు. దేవుడు రాయించాడు కాబట్టి మనం చదివి తెలుసుకొన్నం. తనకు ఇదంతా ఎందుకు జరిగిందో యోబు దేవున్ని అడగాలిని అనుకున్నాడు. కాని అతనికి ఆ అవకాశం దొరకలేదు. దేవున్ని అడగాలని చాలా ప్రశ్నలు రాసుకున్నాడు కాని దేవుడే ఆయన్ని చాలా ప్రశ్నలు అడిగేసరికి, దేవున్ని అడగలేకపోయాడు. యోబు 2వ. అధ్యాయం చదివితే ఆయన భార్య ఆయనకు సహకరించపోగా, ఆయనకు ఒక అద్భుతమైన ఆలోచన ఇచ్చింది. ఏమిటంటే అటు ఆత్మహత్య కాకుండా ఇటు హత్యకాకుండా చచ్చిపోయే ఆలోచన ఏమిటి అంటే, “దేవున్ని దూషించి సచ్చిపోరాదు” అంది. “నువ్వు ఇంత నమ్మకంగా ఉంటావా” అంది. శ్రమ చాలా సార్లు ఏం చేస్తుందంటే

మనిషిని క్రుంగదీస్తుంది. “నేనెందుకు శ్రమపడాలి”. “అందరు బాగున్నారు కదా” అనిపిస్తుంది. శ్రమ మనల్ని ఒంటరి వారిగా చేస్తుంది. శ్రమలో ఉన్నప్పుడు క్రుంగి పోవడం ఒక్కటే ఉంటుంది. చాలాసార్లు సలహాదారు కూడ మంచిగ ఉండదు. ఆ తరువాత మనకు తెలుసు, యోబు యొక్క స్నేహితులు కూడ ఎంత అద్భుతమైన సలహాలు ఇచ్చారో, కాని యోబు ఒక అద్భుతమైన మాట అంటాడు దేవుని గురించి. “దేవుని దగ్గర నుండి మనం ఎప్పుడూ మంచే కోరాలా? దేవుడు మనల్ని శిక్షించకూడదా? ఆయన మనల్ని హింసించకూడదా? ఆయన మనకు అప్పుడప్పుడు కీడును అనుమతించకూడదు అని యోబు తన భార్యను ఎదురు ప్రశ్నిస్తాడు. యోబును చూసినప్పుడు చాలా ఆశ్చర్యమనిపిస్తుంది. ఈ రోజు మనందరి చేతుల్లో బైబిల్ ఉంది. కాని చాలా వరకు మనకు బైబిల్ గురించి తెలియదు. కాని యోబును గురించి మనం ఆలోచించినప్పుడు ఒక ఆశ్చరకరమైన విషయం ఏమిటంటే బైబిల్‌లోని అన్ని పుస్తకాల కంటే యోబు గ్రంథం మొట్టమొదటిగా రాయబడిన గ్రంథం. అంటే అప్పటికి పాతనిబంధన రాయబడలేదు. యోబుకు ఎలా తెలుసు ఈ దేవుడు ఇంత సన్నిహితంగా! ఆయన దైవ జ్ఞానం “వేదాంత శాస్త్రము” చదివి నేర్చుకున్నది కాదు. దేవుని పాదాల వద్ద నేర్చుకున్నది. దేవునితో అతనికి ఉన్న సాన్నిహిత్యం అలాంటిది. అంత శ్రమలలో అతన్ని నిలబెట్టింది ఏమిటంటే దేవునితో అతనికి ఉన్న సంబంధం. అందుకే తన దేవుని గురించిన, తన భార్య చూడలేని, తన స్నేహితులు చూడలేని మరో కోణాన్ని చూస్తున్నాడు అందుకే దేవుడు తనని శ్రమల గుండా తీసుకువెళ్లే అధికారం ఉంది అంటున్నాడు యోబు. మరొక చోట (యోబు 19 అధ్యాయం) యోబు ఏమంటాడంటే “నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును”.

లూర్థుస్వామి,
బెల్లంపల్లి


## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2021 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.

2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/–లు, రెండవ బహుమతి రూ॥ 8,000/–లు, మూడవ బహుమతి రూ. 6,000/– సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**



## పునీత మోనికమ్మ
## (పునీత అగస్టీను గారి తల్లి, 'అమ్మ'ల పాలక పునీతురాలు
## (క్రీ॥శ॥332 – 387)

పునీత మోనికమ్మ గారు ఉత్తర ఆఫ్రికాలోని తగాస్టె పట్టణంలో మంచి క్రైస్తవ కుటుంబంలో 332లో జన్మించారు. ఆమె పెరిగి పెద్దకాగా 20వ ఏట పెట్రిషియస్ అను ఒక వ్యక్తితో వివాహం జరిగింది. ఇతడు ఒక అవిశ్వాసి. అవినీతిపరుడు. ముక్కోపి. అయినా ఆ దంపతులకు అగస్టీను, నవిజీయసు అను ఇరువురు కుమారులు పర్పెతువా అను ఒక కుమార్తె సంతానంగా కలిగారు. వీరికి తగిన క్రైస్తవ విద్యలో పెంచడానికి మోనికమ్మ ఎంతో ప్రయాస పడాల్సి వచ్చింది. ఆమె సహనం, నిరంతర ప్రార్థన, ఆదర్శ జీవితం, ఉద్భోధవల్ల భర్త పెట్రిషియసు మరియు ఆయన తల్లియు క్రీ॥శ॥ 370లో క్రైస్తవ మతం స్వీకరించి శాంతిమయమైన సాధు జీవితం గడిపారు.

అయితే ఒక ఏడాది గడిచాక అనగా 371లో పెట్రిషియసు చనిపోగా తన 39వ ఏట అనగా పెండ్లియైన 18వ ఏట మోనికమ్మ విధవరాలయ్యింది. పెద్దకుమారుడు అగస్తీను పైనే ఆయమ్మ ఆశలు పెంచుకున్నారు. అయితే కర్తాగె పట్టణంలో విద్యనభ్యసింపవెళ్లిన అగస్టీను తన 17వ ఏట అపమార్గం పట్టారు. క్రైస్తవంపట్ల సానుకూలత లేక మనిచియయిజం (దేవుడు – సైతాను ఇరువురూ నిత్యులు సమానులను మత విధానం)ను నమ్మారు. మంచిని విడచి సైతాను ఆరాధనా పరమైన చెడు జీవితంకు అలవాటు పడ్డారు. ఒక స్త్రీని తోడుగా ఉంచుకున్నారు. 15 ఏండ్లు అక్రమ జీవితం కొనసాగింది.

ఈ పదిహేను సంవత్సరాలు మోనికమ్మ తన కుమారుని మారు మనస్సుకై నిత్య ప్రార్థన ఉపవాస వ్రతం చేపట్టారు. తమను దర్శించే ఒక బిషప్ గారిని అగస్టీనులో మార్పుకై మనో పరివర్తనకై వెళ్లి కలసి ఉ ద్భోదించమని పదేపదే విధాల ప్రాధేయ పడింది. అయితే ఆ బిషప్ గారు కూడ అగస్తీను వారి నమ్మకం త్రోసివేయలేమని సరిపెట్టుకున్నారు. కాని మోనికమ్మ గారు నమ్మికతో దేవునికి కన్నీటి ప్రార్థన చేశారు, తన కన్నీరు వృధాకాదని విశ్వసించారు.

అయితే అగస్టీనుగారు క్రీ॥శ॥ 383లో రోము నగరంకు వెళ్ల నిశ్చయించారు. అక్కడ కళాశాలల్లో సాహిత్య వ్యాకరణ శాస్త్రాలు బోధింప తలంచారు. తల్లి మోనికమ్మను వెంట తీసికొని వెళ్లడానికి అంగీకరించారు. కాని తాను ఉంచుకున్న స్త్రీని కుమారుని విడిచి పెట్టి తన తల్లికికూడ చెప్పకుండ ఒంటరిగా ప్రయాణం కట్టి ఓడనెక్కారు. రోమునగరం క్షేమంగా చేరుకున్నారు. అక్కడ నుండి 386లో మిలానో నగరం వెళ్లారు. ఇది తెలుసుకున్న తల్లి

అగస్టీను గారిని కలసికోవడానికి ప్రయాణమయ్యారు. ఇటలీచేరుకుని పుత్రుని కలసికున్నారు. అక్కడే ఆమె బిషప్ ఆంబ్రోసు గారికి మిత్రురాలయ్యారు. తన కుమారుడు అగస్టీను గారిని మార్చవలసిందిగా బ్రతిమాలింది. ఆ తల్లి వేడుకోలు సఫలీకృతమైంది. ఆంబ్రోసు గారి ఆదర్శ పరిశుద్ధ జీవితం, దృఢచిత్తం, సద్బోధలు అగస్టీను గారిని సమూలంగా మార్చివేశాయి. 387 ఈస్టర్ పండుగ రోజున మిలానో నగర దేవాలయంలో అగస్టీను గారు దేవుని కృపవల్ల తల్లి ప్రార్థనల వలన బాప్తిస్మం పొంది క్రైస్తవుడయ్యారు. గట్టి పునాది రాయిగా మారారు.

ఈ సందర్భంగా తల్లి మోనికమ్మ గారు అగస్టీను గారితో ఇలా అన్నారు. "నా కుమారుడా! నా జీవితంలో నాకు ఒకే ఒక కోరిక ఉంది. అదే నిన్ను ఒక మంచి కతోలికునిగా చూడటం. ప్రభువు నేను సహసంతో అడిగిన దానికన్నా అధికంగా అనుగ్రహించారు. ఆయనను అనుసరించడానికై ఈ లోకం ప్రసాదించే వాటన్నింటిని వచ్చినచోట సమాధి చేయి నేను నిన్ను కోరేది ఒక్కటే దేవుని పీఠం ముందు ఏనాడూ నన్ను మరువక జ్ఞాపకం పెట్టుకో"! తిరిగి కర్తాగె పట్టణం చేరుకోవాలనే తలంపుతో అగస్టీను గారు తల్లి మోనికమ్మ గారితో రోము నగరం దాపులోని ఓస్తియా రేవు పట్టణం చేరుకున్నారు. కాని అక్కడే వృద్ధురాలును అనారోగ్యంతో ఉన్న మోనికమ్మ గారు పుత్రుడు పునీత అగస్టీనుగారి దివ్య హస్తాల్లో వ్రాలి తమ 54వ ఏట అనగా క్రీ॥శ॥ 387లో పరలోక ప్రాప్తినొందారు.

'చెడు' పై 'మంచి' జరిపిన పోరాటమే మోనికమ్మ గారి జీవితం. ఆయమ్మ పాలక పునీతురాలినిగా పెట్టుకొని 19వ శతాబ్దంలో ఫ్రాన్సులోని పారిస్ నగరంలో క్రైస్తవ తల్లులందరు కలిసి ఒక సంఘం పెట్టుకున్నారు. దురలవాట్లతో చెడుమార్గం పట్టిన పిల్లలు, భర్తలు కలగిన మహిళలందరూ మోనికమ్మ గారు ఆదర్శంగా పరస్పర ప్రార్థనలు సల్పే కార్యక్రమం రచించుకున్నారు. సత్ఫలితాలతో సంతృప్తికర జీవితాలు గడిపినట్లు చెప్పబడుతోంది. మోనిక అనగా ఏకాంతం, ఒంటరి అని అర్థం.

**ధ్యానాంశం**

**"ఆయమ్మ (మోనికమ్మ)కు నాపై ఉన్న ప్రేమను నేనెప్పటికి వర్ణింనరలవికాదు. ఆమె తన చూపులతో మాటలతో మన మనస్సులను దేవుని వైపుకు మరలింప చేసింది. ఓ దేవా! నేను నీ బిడ్డగా ఉండ కలిగానంటే నీవు అటువంటి గొప్ప తల్లిని నాకు దయచేసినందువల్లే" (పునీత అగస్టీను).**

**"దేవా! నాలో నిర్మల హృదయమును సృజింపుము. నూతనమును స్థిరమునైన మనస్సును నాలో నెలకోల్పుము" (కీర్తన 51,10)**




గత సంచిక తరువాయి భాగం

**4. ప్రజలతో యేసు 3:7-6:6**

ధర్మశాస్త్ర బోధకుల నుండి పరిసయ్యుల నుండి పెరుగుతున్న శత్రుత్వము, అపాయము నుండి తప్పించుకొనుటకు యేసు తన శిష్యులతో ఆ ప్రాంతము నుండి వైదొలగెను. అయితే, ప్రజలలో పెరుగుతున్న ఆదరణను కూడా మార్కు తన సువార్తలో తెలియజేస్తున్నాడు. పెరుగుతున్న ప్రజాదరణ యేసును సముద్రతీరము వైపు నడిపించినది. యూదయా, ఇదూమియా యోర్దాను నదీ తీరమునకు ఆవలి నుండి తూరు, సీదోను ప్రాంతముల నుండి ప్రజలు యేసు చెంతకు వచ్చారు. యేసు బోధలు గ్రహించలేకపోయినను, ఆయనను అర్థము చేసుకోలేపోయినను యేసు నుండి స్వస్థత పొందుటకు అనేక మంది ప్రజలు వచ్చారు. అయితే యేసును ఎరిగినటువంటి దయ్యములను యేసు నిశ్శబ్ధపరచారు. దేవుని కుమారునిగ యేసు తన నిజస్వరూపమును ప్రకటించుటకు ఇది సరియైన సమయము కాదు. క్రీస్తు శ్రమల, సిలువ మరణ పునరుత్థాన దృక్పథములోనే ఆయన దైవకుమారత్వము దాగి ఉంది. అది కేవలము స్వస్థపరచుటలో కాదు.

**4.2 శిష్యులను నియమించుట - 3:13-19**

పన్నెండు మంది అపోస్తలులను నియమించుట ద్వారా, యేసు గలిలేయ పరిచర్యలో రెండవభాగము ప్రారంభమైనది. యేసు పర్వతమును పైకెక్కి పన్నెండు మంది అపోస్తలులను నియమించాడు. ఆయన మూడు ఉద్దేశ్యముల కొరకు వారిని

ఎన్నుకొన్నాడు. తనతో ఉండుటకు, సువార్త ప్రకటనకు, దయ్యములను వెళ్ళగొట్టుటకు వారిని ఎన్నుకొన్నాడు. శిష్యులు ఆయనతో ఉండుట మొదటవస్తుంది. సువార్త పరిచర్యలో నున్నవారు గుర్తుంచుకోవలసినది, చేయవలసినది యేసుతో సరియైన సమయము గడపటం. అలా చేయనియెడల ఏ సువార్త పరిచర్యను సరిగ చేయగలరు. యేసుతో సమయమును గడిపి, ఆయనను ఎరుగలేనివారు ఆయన గురించి ఏమి ప్రకటించగలరు? అందువలననే తాను ఎన్నుకొన్న ఈ పన్నెండుమందిని ఎపుడు యేసు తన సామీపమునే ఉంచాడు. వారికి పత్యేకముగా 'అపోస్తలులని' పేరు పెట్టాడు. వారు ప్రత్యేకముగ తన ఆధీనములో ఉన్న సంగతిని తెలియజేస్తున్నాడు. వారితో తన అధికారమును పంచుకుంటున్నాడు. యేసు సాంగత్యములో గ్రహించిన యేసును ప్రకటించుట మాత్రమేగాక, ఆయనొసగిన అధికారశక్తితో ప్రజలను బానిసలుగ చేస్తున్న పైశాచిక శక్తుల నుండి విముక్తి చేసే బాధ్యత యేసు శిష్యులపై ఉన్నది.

**4.3 యేసు బెల్జబూలు - 3:20-30**

యేసు శత్రువులు ఆయనను అపార్థము చేసుకొని యేసు దయ్యములకు అధిపతియైన బెల్జబూలు సాయముతో దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడని ఆయనను నిందించారు. అందుకు సమాధానముగా యేసు రాజ్యము, కుటుంబ సాదృశ్య రూపములో, తాను బెల్జబూలు సాయముతో కాక దేవుని అధికారముతో దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడని తెలియజేస్తున్నాడు. తాను పవిత్రాత్మ శక్తిచే పనిచేస్తున్నాడని తెలియజేస్తున్నాడు. పవిత్రాత్మకు వ్యతిరేకమైన పాపము దూషణ అనగా, పవిత్రాత్మ పశ్చాత్తాపమునకై, పరివర్తనకై మన హృదయములో కలుగజేసే స్పందనలు నిర్లక్ష్యము చేసి, మొండివైఖరితో మూర్ఖత్వముతో ఇంకా పాపములో జీవించటయే. అటువంటి వారు దేవుని క్షమాపణ పొందలేరు. దీనినే దేవుని వాక్కు తెలియజేస్తుంది. "మరణము కాని పాపము చేసిన వానికి దేవుడు జీవము నొసగును. మరణకరమైన, పాపము కూడ కలదు" (1యోహాను 5,16). "పతితులైన వారిని తిరిగి పశ్చాత్తాప మార్గమునకు తెచ్చుట ఎట్లు? ఒకప్పుడు వారా జ్ఞానజ్యోతి పొంది పరలోక వరమును చవిచూచిరి. పవిత్రాత్మలో భాగస్వాములైరి. దేవుని సువార్తను, భవిష్యత్కాలపు శక్తుల ప్రభావములను రుచి చూచిరి. ఐనను భ్రష్టులైరి. వారు దేవుని కుమారుని సిలువ వేయుచు బహిరంగముగ అవమానముల పాలు చేయుచున్నందున వారిని పశ్చాత్తాపమునకు మరల్చుట అసాధ్యము (హెబ్రీ 6:4-6). "సత్యము మనకు తెలియజేయబడిన తరువాత కూడ మనము బుద్ధిపూర్వకముగ పాపములు చేయుచున్న యెడల, ఆ పాపములను తొలగింపగల బలి ఏదియును లేదు" (హెబ్రీ 10,26). ఇదియే యేసు ద్వారా దేవుడు చేస్తున్న రక్షణ కార్యమును బుద్ధిపూర్వకముగ తిరస్కరించుట.

**సశేషం.....**



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

**"నా శిష్యుడని ఈ చిన్నవారలలో ఒకనికి ఎవడేని ఒక గ్రుక్కెడు మంచి నీరొసగువాడు తన బహుమానమును పోగొట్టుకొనడని మీతో చెప్పుచున్నాను" (మత్తయి 10,42).**

సహాయ హస్తం అందించడం మన జీవితంలో మనం చేయగలిగే అత్యంత అందమైన విషయం. అందరిలో దేవుని చూడగలిగేవాడు తప్పకుండా అందరికి సహాయం చేస్తాడు. దీని కోసం మనమందరం ఒకే గురువు యొక్క శిష్యులమని మరియు అతని పేరు యేసు అని గుర్తించుకోవాలి. మనం ఇతరులకు సహాయ హస్తం అందించినపుడు మనం యేసయ్యకు సహాయం చేస్తున్నామని మరిచిపోకూడదు. అటువంటివారు తమ బహుమానమును పోగొట్టుకొనడని యేసయ్య మనకు నేర్పిస్తున్నారు.

బిడ్డలారా! ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే, మనం ఇతరులకు సహాయం చేసినపుడు, వారి నుండి ప్రతిఫలాన్ని ఆశించకూడదు, ఎందుకంటే మనకు ప్రతిఫలమిచ్చేవాడు యేసు ప్రభువే. అందుకే ప్రతిఫలము కాంక్షించు అందరిలో యేసయ్యను దర్శించి, అందరికి తోడ్పడి యేసయ్యకు ప్రియమైన బిడ్డలుగా జీవిద్దాం!

దేవుడు మిమ్ములను దీవించును గాక.

# శుభవచనం బైబిల్ క్విజ్

**యోవేలు 1 - 3 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు.........................విచారణ .............................

ఫోన్ నెంబర్.................................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

1) నేను నా పవిత్ర నగరమైన ................................................................................ వసింతును.

2) పెతూవేలు కుమారుడు ......................................................................................... .

3) కాని ప్రభువు తన్ను ................................................................... వేడిన వారి నందరిని కాపాడును.

4) మీరు ....................................................................................... సన్నద్ధులు కండు.

5) కాని ప్రభువు తన ............................................................................ ఆశ్రయమగును.

6) ........................................................................................ నేను సియోనున వాసము చేయుదును.

7) జనులు ................................................................................ ఉండవలెనని ప్రకటింపుడు.

8) దేవుని పవిత్ర పర్వతమైన ..................................................................................... .

9) పూర్వము వలెనే ................................. వర్షమును .......................... వర్షమును దయచేసెను.

10) నీ కళ్లములు ........................................................................................ నిండును.

11) పవిత్ర సభకు ..................................................................................... ప్రోగు చేయుడు.

12) ప్రభువు దినము ...................................................., ........................................ .

13) అప్పుడు మీరతనికి ...................................... ద్రాక్షారసాయమును అర్పింపవచ్చును.

14) జాతులు సిద్ధమై ....................................................... లోయకు రావలెను.

15) యుద్ధమునకు సన్నద్ధమైన ............................................. బారులు తీరుచున్నవి.

16) మీకు మహోపకారములు చేసిన ...................................... మీరు స్తుతించె కీర్తింతురు.

17) దేవుని మందిరము నుండి ఒక యేరు పారి ..................................... లోయను తడుపును.

18) ఏరులు ఎండిపోయినవి గాన ....................................... నీకు మొరపెట్టుచున్నవి.

19) ఆ కాలమున యూదా యెరూషలేములకు మరల .................................... ఒసగుదును.

20) పొలములు పాడైనవి ............................................. నాశమగుటచే భూమి దు:ఖించుచున్నది.

21) ప్రభువు రోజు ........................................................................ .

22) వారు బందీలైన నా ........................................................... కొరకు చీట్లు వేసికొనిరి.

23) మీ గానుగల చెంతనున్న తొట్లు ............................................ ఓలీవు తైలముతోను నిండిపోవును.

24) నేను తప్ప మరొక ................................................ లేడనియు గుర్తింతురు.

25) ఇప్పుడైనను మీరు ................................................ తో నా చెంతకు మరలిరండు.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ అగస్టు నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: ఆమోసు గ్రంథం 1 - 9 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"చిన్నబిడ్డలను నా యొద్దకు రానిండు. వారిని ఆటంకపరపకుడు. ఏలయన అట్టి వారిదే పరలోకరాజ్యము" అనే మాటతో చిన్న పిల్లలపైనా తనకున్న ప్రేమాభిభావాన్ని చూపించిన యేసయ్యను మనం ప్రేమిద్దాం. ఈ అంశాన్ని తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:.................................వయస్సు........తరగతి........స్థలం................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ మే నెల 20వ తేదీలోపు మాకు పంపించాలి.



# అంజనా జార్జ్ – దేవుని ప్రేమించుటలో యవ్వనస్తుల యొక్క ఆదర్శం

"చిన్నప్పటి నుండి దివ్యసత్ప్రసాద యేసునకు అంకితమైన జీవితముతో క్యాన్సర్ బాధలను కూడా ఆనందంగా స్వీకరిస్తూ దానిని యేసయ్య మహిమను అర్పించుకుంటూ మరణం దగ్గరపడుతున్న తన జీవితంలోని అత్యంత బాధాకరమైన సమయంలో కూడా చిరునవ్వుతో యేసు స్వామిని ఆలింగనం చేసుకుంటూ జీవించారు".

ప్రియ సహోదరులారా! ఇది ఇటీవల కాలంలో శ్రీసభచే ధన్యులుగా ప్రకటించబడిన "కార్లో ఆక్యుటిస్" గారిని సూచించేది చెందిన, మనతో పాటు జీవించిన ''అంజనా జార్జ్'' అనే 27 ఏళ్ళ యవ్వనస్తురాలును సూచిస్తుంది. "అంజనా జార్జ్" ఈ పేరు మనకు అపరిచితమైనదే కావచ్చు కాని ఈమె కేరళ రాష్ట్రంలోని చాలా మంది యవ్వనస్తుల జీవితాలను ఎంతగానో ప్రభావితం చేయడం అభినందనీయం.

"అంజనా జార్జ్" 1994, ఏప్రిల్ 2న కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో జన్మించి, 2022 జనవరి 21న ప్రభునందు నిద్రించారు. తాను తన జీవితంలోని చివరి ఐదు సంవత్సరములు క్యాన్సర్ వ్యాధితో పోరాడారు. "పవిత్ర దివ్యసత్ప్రసాదంపై" ఆమెకుగల భక్తి ఆమె ప్రత్యేకతకు గల కారణం అని చెప్పవచ్చు. ఆమె తన జీవితంలోని చివరి దశలో కూడా "దివ్యసత్ప్రసాద యేసుని'' ఎంతగానో ప్రేమించి, ప్రతి రోజు "దివ్యపూజాబలి" లో పాల్గొనేది. క్యాన్సర్ కణాలు తన కళ్ళు, చెవులు, కాలేయం, నోరు, దవడ మొదలయిన భాగాలకు వ్యాపించినా తాను యేసు ప్రభు కోసం ఎంతగానో పరితపించింది. ఇన్ని కష్టాలు, బాధల మధ్య ఆమె యేసుప్రభును ఎంతగానో ప్రేమించి, ఎందరినో "పరిశుద్ధ దివ్యసత్ప్రసాదం యేసు" వైపుకు నడిపించింది.

"నమ్మదగినవాడు, ప్రేమామయుడు, దయామయుడు, అంగీకరించువాడైన యేసు ప్రభును గూర్చి అందరికీ తెలియజేయడమే తన జీవిత లక్ష్యం" అని ఆమె పేర్కొన్నారు. ఈ విధంగా ఆమె ఎంతోమందిని యేసుప్రభు చెంతకు తన జీవితం ద్వారా నడిపించారు.

ప్రియమైన యువ్వనస్తులారా! ఈ యవ్వనస్తురాలు యొక్క జీవితం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం. తాను ఈ లోకంలో కేవలం 27 సంవత్సరాలు మాత్రమే జీవించారు. కానీ, చాలా మందిని యేసుప్రభునకు ఆకర్షితులను చేసి శ్రీసభ యొక్క నిర్మాణంలో ఆమె పోషించిన పాత్ర ఎంతో అద్భుతమైనది. నేటికాంలో చాలా మంది యవ్వన సహోదరులు దేవాలయానికి, దేవునికి దూరంగా ఉండి ఈ లోక ఆశలను, ఆర్భాటాలను విలాసవంతమైన జీవితాన్ని జీవించాలని కోరుకుంటున్నారు. క్రైస్తవత్వం మరియు యేసు ప్రభును ఒక అడ్డంకిగా భావిస్తున్నారు. కాని, ఈ లోకంలో 'దివ్యసత్ప్రసాద యేసుతో' మరియు 'శ్రీసభ'తో కలిసి ఉండుట ద్వారా లభించే ఆనందం ఇతర ఏ కార్యాలలోనూ అభించదు అని జీవితం ద్వారా 'అంజనా జార్జ్' మనకు నేర్పిస్తున్నారు.

ప్రియమైన సహోదరులారా! మీరు మీ జీవితంలోని అతి ముఖ్యమైన దశలో ఉన్నారు కావున యేసు ప్రభువుతో పయనించుటకు ప్రయత్నించి చూడండి. ఆయన మీ జీవితాలను అద్భుతమైన స్థాయికి చేర్చుతారు. "అంజనా జార్జ్" తన జీవితంలో యేసు ప్రభువుతో నడువగలిగారు కావున తన జీవితంలోని అతి బాధాకరమైన రోజులలో కూడా ప్రపంచంలోనే సంతోషకరమైన వ్యక్తిగా ఆమె జీవించారు.

"మనము కూడా యేసుప్రభువుతో ఏకమై మన జీవితాలను దేవునికి ప్రీతికరముగా మార్చుకుందాం"

**అంతోని ఫిలోమినా**

# ప్రార్థనాంజలి ప్రార్థన పుస్తకము





ఈ ప్రార్థనా పుస్తకము కుటుంబంలోని ఒక అమూల్య నిధిగా పరిగణించి దీనిని ఉపయోగించుకొని, ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం కృషి చేయండి. ఇందులోని మొదటి భాగంలో అందరు నేర్చుకోవాల్సిన ప్రాథమిక ప్రార్థనలున్నాయి. రెండవ భాగంలో, విశ్వాసులందరు తెలుసుకోవాల్సిన విశ్వాస సత్యాలు కనిపిస్తాయి. ఈ సత్యాలను అందరు శ్రద్ధగా చదివి నేర్చుకోవాలి. మూడవ భాగంలో వివిధ సందర్భాల కొరకు ప్రార్థనలు కలవు. ప్రతిదినం కుటుంబంలో ప్రార్థించాల్సిన ప్రార్థనలు నాలుగవ భాగంలో ఉన్నాయి. తపస్సు కాలంలోని శుక్రవారాల్లో సిలువ మార్గము చెప్పడానికి వీలుగా ఐదవ భాగంలో సిలువ మార్గం ముద్రించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మీ ఆత్మీయ మిత్రునిగా భావించి ఎల్లప్పుడూ ప్రార్థనా శక్తితో జీవించే అలవాటును స్వంతం చేసుకోండి.

**ప్రతులకు మమ్ములను సంప్రదించండి.**

# బైబిల్ దృశ్యమాలిక


యెహోవా ఆజ్ఞప్రకారం కుటుంబ సమేతంగా తిరిగి ఈజిప్టుకు వెళ్లాడు. అన్న 'ఆరోను' వచ్చి ఇతనిని కలుసుకున్నాడు.
"మోషే" ..... రా! చాలా సంతోషం ..!!
ఓహో ఆరోను !
చెప్పు.., క్రొత్త సంగతులేంటి?
నువ్వు కనబడక పోతివిగదా? వందలాది మన వారిని ఉరితీయించారు .....
!?
నిరుడు రాజు చనిపోయాడు ఇప్పుడాయన కొడుకు రమేసుస్ II ఏలుతున్నాడు. మన కష్టాలు రెండంతలు అయినాయి .....
!!
అదంతా అంతం కాబోతుంది! నేను ఫారోతో మాట్లాడబోతున్నాను. దయచేసి నాతో కలసిరా !


మోషే, అహరోనులు ఫారో ఎదుట
నన్ను పూజించడానికి నా జనులను వెళ్లనివ్వు ఇదే యెహోవా శాసనం
యెహోవా ఎవరు? మీ పనేదో మీరు చూచుకు పోండి! వెళ్ళండి. ఇక్కడ నుంచి పొండి ... !!
యెహోవా ఆజ్ఞ ధిక్కరించడానికి నీ కెన్ని గుండెలు.. !
ఓ...! గారడి వాడివా? గారడి చేసే వాళ్లూ, మాంత్రికులు మాకూ ఉన్నారు ఇక్కడ.
ఆ మాంత్రికుల కర్రలు కూడా పాములైనాయి. కానీ! “మోషే” చేసిన పాము వాటన్నిటిని మింగివేసింది. అయినా ఫారో ఆ ప్రజలను పోనియలేదు

# జూన్ - శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**హోషేయా 1-14 అధ్యాయాలు**

1) నెబుకద్నెసరు, రెండవ యేట (2,1)

2) దానియేలు (12,13)

3) హబక్కుకూ (14,33)

4) దానియేలు (2,46)

5) కరుణ (3,90)

6) సింగముల (6,22)

7) రత్నమువలె (10,6)

8) దేవుని (14,4)

9) అందము, తెలివి తేటలు (1,4)

10) జ్ఞానమును, నేర్పును (5,12)

11) మేకపోతు (8,21)

12) ఏడు (14,32)

13) సుసన్న (13,31)

14) బేలు (14,11)

15) బలమును (11,15)

16) ప్రేమించు (9,4)

17) శాశ్వత (9,24)

18) శాశ్వత జీవి (7,9)

19) రహస్యము (2,28)

20) సువర్ణ మూర్తిని (3,12)

21) ఆత్మ (4,8)

22) సింగముల (6,27)

23) సిరియా (11,19)

24) ప్రతికార్యమును (13,42)

25) అధికారమును, శక్తిని, కీర్తిని (2,37)

**వచ్చే నెల పాఠ్యాంశం: ఆమోసు గ్రంథం 1- 9 అధ్యాయాలు**

# జూలై - శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**దానియేలు 1-24 అధ్యాయాలు**

1) గుండె (11,8)

2) మనవులాలించి (14,8)

3) హృదయ పూర్వకముగా (7,14)

4) కారుణ్యమును (6,6)

5) ప్రేమానురాగములతో (11,4)

6) శ్రమ (9,12)

7) ప్రభువునైన (10,12)

8) పావురముల (11,11)

9) కన్యద్దైవము (13,4)

10) దిక్కులేనివానికి (14,3)

11) నా ప్రవక్తలను (6,5)

12) యిస్రెయేలు (1,4)

13) యిస్రాయేలునకు, ప్రభువు (9,8)

14) దేవుని (1,10)

15) ఎడ్లను, గొఱ్ఱెలను (5,6)

16) పాపములు (7,2)

17) ప్రభువు (12,6)

18) యిస్రాయేలు (2,1)

19) సహాయము (7,7)

20) దర్శనములు (12,10)

21) నీడన (14,7)

22) ఫలములను (10,13)

23) ధర్మశాసనములు (8,12)

24) హృదయముతో (14,4)

25) గోమెరును (1,3)

**వచ్చే నెల పాఠ్యాంశం: ఆమోసు గ్రంథం 1- 9 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.**

అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com